వాహనాలు నడిపే మైనర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి బస్టాండ్ ఆవరణంలో వాహనాలు నడుపుతున్న మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలిసి తెలియని వయసులో అధిక వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను ఒమ్ము చేయవద్దని మైనర్ పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

భైరవకోన వాటర్ ఫాల్స్ వద్ద అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోన వాటర్ ఫాల్స్ దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలోని జంగంవారిపల్లి గ్రామానికి చెందిన చౌడ రవి చంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో 5 లక్షల నుండి 7 లక్షల వరకు ఖర్చుతో వాటర్ ఫాల్స్ సుందరీకరణ మరియు ప్రమాదాలు నివారణకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకొల్లు మల్లికార్జున్‌రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ సిద్దు వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి జైరెడ్డి, బోయమడుగుల తిరుపతిరెడ్డి, భువనగిరి వెంకటయ్య, చెరుకుపల్లి రాధాకృష్ణ, ఎం అటేలయ్య, వాడ లక్ష్మిరెడ్డి, వాడ మనోహర్‌రెడ్డి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పర్యావరణపై అవగాహన

సెక్షన్ అధికారి పీవీ సాయికుమార్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో సెక్షన్ ఆఫీసర్ పీవీ సాయికుమార్ ఆధ్వర్యంలో పచ్చదనం, పర్యావరణ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సెక్షన్ అధికారి పివి సాయికుమార్ మాట్లాడుతూ పచ్చదనం పర్యావరణం సకల జీవకోటి రాశుల మనుగడుకు ఎంతో పునాది అన్నారు. ప్రకృతిలోని పచ్చదనాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడిందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకునేందుకు ముందుగా మానవ జీవితంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించు కోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణాన్ని కలుషితం చేయడంతో పాటు ముప్పు కలిగిస్తుంది అన్నారు. పై విషయాలన్నింటినీ గుర్తెరిగి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అటవీ సంపదను కాపాడుకుందాం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది బీట్ అధికారి జాన్‌రెడ్డి, ప్రొటెక్షన్ వాచర్లు, డి డేవిడ్, ఎన్ ఇ రమణయ్య పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు అన్నవరం పాడు కాలనీలో నివసిస్తున్న పేద బ్రాహ్మణ మహిళ భవానికి 100 రోజులకు సరిపడా బియ్యం నూనె నిత్యవసర వస్తువులు అందించి శ్రీ సూర్యశ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మానవత్వం చాటారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పేద బ్రాహ్మణ వృద్ధురాలు భవాని భర్త చనిపోయి కుటుంబ ఇబ్బందులు దశలో ఆమె అనారోగ్యంతో కాలు విరిగి మంచానికి పరిమితం అయింది. చేతికొచ్చిన కుమారుడు సాయికుమార్ ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరి షుగర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల్లో తింటానికి బియ్యము నిత్యవసర వస్తువులు లేక ఉప్మా తింటూ అర్థ ఆకలితో ఉంటున్నారు. వీరి పరిస్థితి తెలుసుకున్న సాయి మిత్రుడు కిరణ్ ద్వారా విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష ఉండి వారికి వైద్య ఖర్చులకు మందులకు కుటుంబ పోషణకు దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిక్కాల కిరణ్ కుమార్ సూర్య శ్రీ ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో బుజ్జి బ్రదర్స్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యాయులు కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ నాయబ్‌రసూల్ కుమార్తె వివాహ వేడుకల్లో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బుజ్జి పాల్గొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సీఎస్‌పురంలో ఆర్ఎంఎస్ కళ్యాణమండపంలో జరిగిన వివాహ వేడుకల్లో బుజ్జి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు సచివాలయ కన్వీనర్ బలభద్ర జాన్, విశాలాంధ్ర విలేకరి ఎస్‌పి నాయుడు, ఆంధ్రజ్యోతి విలేకరి మన్నేపల్లి మహేంద్ర, షేక్ జిలాని, వైసీపీ నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎలేన్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాయపూడి ఎలేన్ కుమార్ నియమితులయ్యారు. ఆ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ నియామకపత్రాన్ని అందజేశారు. మండలంలోని ఎం ముప్పాళ్ల గ్రామ సచివాలయ కార్యదర్శిగా ఎలేన్ కుమార్ పనిచేస్తున్నారు. అధ్యక్షుడితో పాటు మరో పదిమందితో ప్రకాశం జిల్లా నూతన కమిటీ నియమితమైంది. సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తాను పోరాడనున్నట్లు ఈ సందర్భంగా ఎలేన్ పేర్కొన్నారు. తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కే.ఆర్. సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ కే.వీ.సత్యనారాయణకు ఎలేన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పిచ్చికుక్క స్వైర విహారం

యువకుడికి గాయాలు



విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఎస్సీ కాలనీలో ఆదివారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువ కుడు పునీత్ కుమార్ జెసిబి ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో జెసిబితో పని చేయించు కున్న వారి వద్ద డబ్బులు అడగడానికి వెళుతుండగా పునీత్ కుమార్ పై దాడి చేసి గాయపరిచింది. దీంతో పునీత్ కుమార్‌ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్సలో భాగంగా రాబిస్ ఇంజక్షన్ చేసి వైద్య పరీక్షలు అందించారు.

తాగితోలితే తాటతీస్తారు!

- మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న వైనం
- తొలిత బుజ్జగింపులు తదుపరి కఠిన చర్యలు

విశాలాంధ్ర-పీసీపల్లి : నిత్యం రోడ్డు ప్రమాదాల రూపంలో కొనసాగుతున్న మరణ మృదంగానికి అతిగా మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమే కారణాలవుతున్నాయి. మద్యం మత్తు కారణంగా ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు తనిఖీలు చేస్తున్నప్పు టికీ ఫలితాలు అనుకూలంగా రావడం లేదు. రోజురోజుకు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడంతో పోలీసులు కఠిన వైఖరి అవలంభిస్తున్నారు. నిత్యం శ్వాస నిర్ధారణ పరీక్షలు చేసి తాగి వాహనం తోలుతున్నట్లు తేలితే కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నారు. మద్యం ఆరోగ్యానికి ముప్పు అని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదమని నిత్యం వివరిస్తూనే ఉన్నారు. అయినా ఎవరు అవలంభించడం లేదు. పెద్దలు యువత అక్షరాస్యులు నిరక్షరాస్యులు అందరూ ఇదే తీరును వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించడం లేదు. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి ఇటువంటి పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మద్యం తాగి రోడ్లపైకి వాహనాలతో వస్తామంటే పోలీసులు ఇక కుదరదు పొమ్మంటున్నారు ఈ నేపథ్యంలో నిత్యం తనిఖీలు నిర్వహించటం వాహన చోదకులకు బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు చేయడం చేపడుతున్నారు.

మొదట బుజ్జగింపులు తదుపరి కఠిన చర్యలు

మద్యం సేవించి వాహనాలు నడిపి నిబంధనలను అతిక్రమించవద్దని పోలీసులు సూచిస్తున్నారు. మరి కొన్నిచోట్ల కుటుంబ సభ్యులపైన ప్రమాణాల సైతం చేస్తున్నారు. బెదిరించినా భయపెట్టిన తీరు మారకపోతే కేసులు నమోదు చేస్తామంటున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి లైసెన్స్ వాహన పత్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. మద్యం సేవించి ఒంటరిగా వాహనాన్ని నడుపుకుంటూ వెళితే వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. అదే ఇద్దరు వ్యక్తులు వాహనంపై ఉంటే అందులో ఒకరు మద్యం సేవించకపోతే ఆ వ్యక్తి సొంత పూచికత్తుతో వాహనాన్ని అప్ప జెప్తున్నారు. ఆపై కోర్టులో హాజరుపరిచి జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో జరిమానా మరియు జైలుశిక్ష రెండు విధిస్తున్నారు.

విస్తృతంగా తనిఖీలు

- పీసీపల్లి ఎస్ఐ ఏ నాగేశ్వరరావు

మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అందుకే మండల ముఖ్య కేంద్రాల్లో గ్రామాల్లో ఎప్పటికప్పుడు వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుపడితే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నాం వీరికి జరిమానాలతో పాటు జైలు శిక్ష సైతం విధించే అవకాశం ఉంది. తద్వారా మండల ప్రజలందరూ మద్యం సేవించి వాహనాలు నడపకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరుకుంటున్నాను.

కంభం చెరువు వద్ద పెద్దపులి అడుగులు

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. నల్లమల్లో వుండాల్సిన పెద్దపులి జనావాసాలకు సమీపంగా సంచరించడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. నల్లమలలోని దట్టమైన అటవీప్రాంతాన్ని దాటి కంభం చెరువులో నీళ్లు తాగింది. పెద్దపులి సంచరించినట్లు పాదముద్రలను గుర్తించారు. గొట్టిపడియ నుండి మాగుటూరు, లక్ష్మీపురం, మొట్టి గొంది మీదుగా నాగులవరం వైపుగా కుంబం చెరువులోకి శనివారం వచ్చి తిరిగి అదే దారిలో అడవిలోకి వెళ్లిందని మార్కాపురం ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

మదర్సాకు రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మండలంలోని వేలూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇస్లాహున్నిసా మదర్సాకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మా శేషి రెడ్డి, వేలూరు గ్రామ ముస్లిం మత పెద్దలు పఠాన్ అల్లబక్షు, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాజకీయాలకు, పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గంగుపల్లి సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను మంత్రి సురేష్ ప్రజలకు వివరించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ఎలకా శ్రీనివాసులపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్లక్ష్యంగా విధి నిర్వహణపై పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని సబ్ కలెక్టర్‌కు మంత్రి ఆదేశాలిచ్చారు. హాజరు కాని 7 మంది వాలంటీర్ లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పలు సమస్యలను అధికారులతో మంత్రి మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడు, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి అరుణాబాయి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హాకీ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాకీ శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై రామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో హాకీ కోచ్ వెంకట్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న హాకీ శిక్షణ శిబిరాన్ని స్థానిక ఎస్సై రామిరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రామిరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల్లో శారీరిక దృఢత్వం మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని కావున క్రీడలు అందరు ఆడాలని అన్నారు. డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ మనదేశంలో పుట్టి కనుమరుగవుతున్న జాతీయ క్రీడ హాకీని చీమకుర్తి ప్రాంతంలోని విద్యార్థినీ విద్యార్థులకు పట్టుదలతో కోచ్ వెంకట్ పరిచయం చేశారన్నారు. ప్రతిరోజు క్రీడాకారులకు హాకీని ఉచితంగా నేర్పిస్తూ ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి రవి, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్ సుబ్బారావు, డి శ్రీనివాసరావు, కౌన్సిలర్ కాజా మొహిద్దిన్, కో ఆప్షన్ నెంబర్ ఎస్ దాని భాష, అహ్మద్ భాషా, శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడిహరి, పి రామకృష్ణారెడ్డి, జి శ్రీనివాసరావు, గెలాక్సీ హాకీ స్పోర్ట్స్ క్లబ్ కోచస్ ఉమామహేశ్వరరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భైరవకోనను సందర్శించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోన దేవస్థానంను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సమేతంగా భైరవకోనను సందర్శించి పూజలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులతో భైరవకోనను సందర్శించిన భైరవకోనలోని జలపాతాన్ని సందర్శించి త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భైరవకోనను సందర్శించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులురెడ్డికి ఆలయ ఈఓ. నర్రా నారాయణరెడ్డి ఆహ్వానం పలికి శేష వస్త్రాలతో సన్మానించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బసిరెడ్డి జయరామిరెడ్డి, బసిరెడ్డి తిరుమలరెడ్డి, అటేలయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణం

విశాలాంధ్ర - కొరిశపాడు : రావినూతల గ్రామంలో ఆదివారం బాచిన చెంచు గరటయ్య రావినూతల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలోని ప్రజలందరూ నన్ను ఎంతగానో ఆదరించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు పేద ప్రజలు నివేశన స్థలాల కోసం దేవాదాయ భూమిని గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇప్పించడం జరిగిందనీ అన్నారు. అదేవిధంగా గ్రామంలో సమస్య గుర్తించి జల జీవన్ మిషన్ పథకం ద్వారా 50.85 లక్షల నిధులతో ఇంటింటికి త్రాగునీరు అందించేదానికి ప్రభుత్వం ముందు కొచ్చిందన్నారు.

చీమకుర్తి బీజేపి పట్టణ అధ్యక్షుడిగా బొడ్డు శంకర్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా స్థానిక వైద్యులు బొడ్డు శంకరరావును పార్టీ జిల్లా అధ్యక్షులు ముప్పల వెంకటరమణ రావు నియమించారు. ఈ సందర్భంగా బొడ్డు శంకరరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పార్టీపెద్దలు ఉంచిన బాధ్యతలను నిర్వహిస్తానని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాకుపార్టీ బాధ్యతలు ఇచ్చేందుకు కృషి చేసిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

మిషన్ 50 గో టు విలేజ్ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు నూతన ప్రజాస్వామ్య ఉద్యమానికి రాజకీయాలు అతీతంగా మద్దతు కూడా కట్టాలని ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తాతపూడి బాల రోశయ్య అన్నారు. ఈ నెల 23న ఒంగోలులోని హెచ్‌సిఎం గ్రౌండ్లో జరుగు మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని, అధిక సంఖ్యలో నాయకులకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్ల వర్గీకరణ 28 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి నా రిజర్వేషన్ల వర్గీకరణలో మాత్రం జాప్యం జరుగుతుందని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పోరాడి రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తారని తెలిపారు. గ్రామాల నుండి ప్రతి కార్యకర్త ఈ సభకు హాజరు కావాలని కోరారు.

22 మహాసభల నిర్వహణకు అంజిరెడ్డి రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎమ్.యూ) 22వ రాష్ట్ర మహాసభలు ఆగష్టు నెలలో జరగనున్నాయి. ఈ మహాసభల నిర్వహణకు నల్లమలపు అంజిరెడ్డి ఆదివారం జరిగిన ఆహ్వాన కమిటీ సమావేశంలో రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. వీరితో పాటు పలువురు తమ వంతుగా మహాసభల విజయానికి చేయూతనిచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కష్టజీవుల హక్కుల కోసం ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల నిర్వహణకు సహకరించాలని శ్రీధర్ కోరారు.

రాధా తల్లిదండ్రులకు భరోసాగా ఉంటాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జిల్లాలపాడు గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి కుమార్తె రాధా ఈ నెల 17వ తేదీ హత్యకు గురైనదని విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం భూపాల్‌రెడ్డి తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి తెలియజేయడంతో జిల్లాలపాడు గ్రామంలోని సుధాకర్‌రెడ్డి ఇంటిని ఆదివారం వారు సందర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ఇటువంటి సంఘటనలు ఏ కుటుంబంలో జరగరాదని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, మోటాటి సుబ్బారెడ్డి, గొరిగే సుబ్రమణ్యం, వెన్న రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, వెన్న వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

22వ రాష్ట్ర మహాసభల విజయవంతమే లక్ష్యం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంలో నేతలకు దిశానిర్దేశం

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎమ్.యూ) 22వ రాష్ట్ర మహాసభలు విజయవంతమే లక్ష్యంగా సన్నాహాలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ నేతలకు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. పట్టణం లోని పూర్ణ ప్యాలెస్‌లో ఆదివారం సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమితి సమావేశం పార్టీ జిల్లా కౌన్సిల్ నాయకుడు షేక్ కాలేషాగారి ఖాదర్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ ఆగష్టు నెలలో బాపట్లలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలు జరిపేందుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్నీ నియోజకవర్గ, మండల, గ్రామ శాఖ సమావేశాలు ఏర్పాటు చేసి మహాసభలు జయప్రదం చేయటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో ఎర్రజెండా బాపట్లలో రెపరెపలాడేలా కార్యచరణ చేయాలని సూచించారు. 10 వేల మందిలో బాపట్ల పుర వీధులో భారీ ర్యాలీ నిర్వ హించి బహిరంగ సభ ద్వారా ప్రభుత్వాలకు కనువిప్పు కలిపించాలని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆవుల శేఖర్, జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, తుమ్మల పూర్ణచంద్ర శేఖర్‌రావు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, బావిరెడ్డి ప్రభాకర్, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, అక్కల నాగమణి, మేడా వెంకట్రావు, మల్లెల ఏసేబు, షేక్ షంషూన్‌బీ, మేకల రమణయ్య, అద్దంకి నాగేశ్వరరావు, సన్నమూరి శ్రీనివాసరావు, షేక్ జిలానీ, షబ్బీర్, సింహాద్రి శివయ్య,దొంతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ముండ్ల జాన్ తదితరులున్నారు.

మహాసభల నిర్వహణకు వచ్చిన వాగ్దానాలు

- నల్లమలపు అంజిరెడ్డి - రూ. 50 వేలు
- కనపర్తి కృపాదాసు మాస్టర్ కుమారుడు బెనహర్ మాస్టర్ - రూ. 25 వేలు
- పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సైనికుడు - రూ. 25 వేలు
- శ్రేయోభిలాషి - రూ. 25 వేలు
- కాబోతు రామస్వామి వారసులు విజయశేఖర్ - రూ. 10 వేలు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముండ్ల జాన్ - రూ. 10 వేలు
- షేక్ కాలేషాగారి ఖాదర్ బాషా - రూ. 10 వేలు
- షేక్ కాలేషాగారి సైదా జ్ఞాపకార్థం మనుమళ్లు - రూ. 10 వేలు
- పల్లెపు నరసింహం - రూ. 10 వేలు
- అప్పిల సరోజ భర్త తన్నీరు సింగరకొండ - రూ. 10 వేలు
- బావిరెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు ప్రభాకర్ - రూ. 5 వేలు, 2 క్వింటాళ్ల బియ్యం
- మందా సూరిబాబు ఏల్చూరు సర్పంచ్ - రూ. 5 వేలు
- తుమ్మల పూర్ణచంద్రశేఖర్ - రూ. 5 వేలు
- అక్కల నాగమణి - రూ. 5 వేలు
- దొంతిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి - రూ. 5 వేలు
- కొత్తపట్నం సీపీఐ మండల సమితి - రూ. 100 కేజీల చికెన్

రాష్ట్రాన్ని నిట్ట నిలువునా ముంచిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - వేమూరు : ఆంధ్ర రాష్ట్రాన్ని నిట్ట నిలువునా ముంచి, రాష్ట్రానికి రాజధాని లేని స్థితిలో ఆంధ్ర రాష్ట్ర నిలబెట్టిన దౌర్భాగ్య ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనంద్ బాబు విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ పుర వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్రానికి ఇది ఏమి కర్మ కార్యక్రమం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అవినీతి తప్ప రాష్ట్ర అభివృద్ధిపట్టడం లేదన్నారు. దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అదేవిధంగా అత్యధిక కేసులు ఉన్న ముఖ్యమంత్రి కూడా జగనే అన్నారు. ఇటువంటి దుర్మార్గపు ముఖ్యమంత్రి రాష్ట్రానికి రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల కర్మ పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నానంటూ వాటిలోనే అక్రమ మార్గాన వేల కోట్లు వైసిపి నేతలు దండుకుంటున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాములో రాజధాని నిర్మాణం కోసం 16 వేల కోట్లు ఖర్చు చేస్తే మేము నిర్మించిన రాజధాని లోనే ఉంటూ రాజధాని అమరావతిని చిందర వందర చేశారని తెలియజేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాంధాగారాలు

విశాలాంధ్ర-టంగుటూరు : గ్రంథాలయాలు విజ్ఞాన బాంధాగారాలని స్థానిక గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధన్‌రాజు అన్నారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞానశిబిరం నిర్వహించారు. వర్ధనరాజు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఉండే పుస్తకాలను చదవడం వలన మేథోసంపత్తి, విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని తమ మేథోసంపత్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రముఖ స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నిమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో విద్యార్థులు 24 మంది పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాదాసి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని కందులూరు గ్రామంలో ఆదివారం జరిగిన పెనుమాకు వారి వివాహ వేడుకల్లో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్‌సిపి జిల్లా అధికారి ప్రతినిధి బొట్ల రామారావు, ఇన్కమ్ టాక్స్ అధికారి బొడ్డు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు బోట్ల సుబ్బారావు, నిడమానూరు సొసైటీ మాజీ చైర్మన్ రమణారెడ్డి తమ్ముడు ఎంపీటీసీ వరుణ్ డేవిడ్ రాజు, వినోద్, రామకృష్ణ, క్రాంతి, మోహన్, రాంబాబు, సునీల్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

దేవిరెడ్డి వివాహ వేడుకల్లో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (లేట్) రామలక్ష్మమ్మ దంపతుల కుమారుడు సుధీర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం ఆర్లపడియ గ్రామ వాస్తవ్యులు మూలే మాలకొండారెడ్డి, వరమ్మల ఏకైక పుత్రిక లక్ష్మీపద్మావతిల వివాహ వేడుకలు వగ్గంపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్యలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

నడవడికకు బైబిల్ మార్గం

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యార్థి దశ నుంచి పిల్లల నడవడికకు మార్గాన్ని నిర్దేశిస్తున్న బైబులను అనుసరించాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ చూసించారు. ఆదివారం మండలంలోని వెలిగండ్ల బాప్టిస్ట్ చర్చిలో విబిసి వేసవి బైబిల్ క్లాసులు పది రోజుల పాటు నిర్వహించారు. చిన్న పిల్లలకు బైబిల్ క్లాసులు ఆటపాటలు నేర్పించడం జరిగింది. సండే స్కూల్ టీచర్, చివర రోజు కార్యక్రమంలో వెలిగండ్ల ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పాల్గొని, పిల్లలకు సర్టిఫికెట్లు, గిఫ్ట్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సిద్ధార్థ జోసెఫ్, బక్క కిషోర్ కుమార్, సండే స్కూల్ టీచర్ విలీనా రేఖ, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, సంఘ పెద్దలు, యువకులు పాల్గొని, విబిసి విజయవంతం చేశారు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

పాలేటి గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళాపురం గ్రామం సమీపంలో పాలేటి ఒడ్డున వెలిసిన ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భగీరథ పాలేటి గంగాభవానికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. భక్తులు వేకువజామునే అమ్మవారికి పాల పొంగళ్ళు పెట్టుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నూతన వాహనములు కొనుగోలు చేసినవారు అమ్మవారి సన్నిధిలో వాహనములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

తెలుగు వారి హృదయాల్లో ఎన్టీఆర్‌కు చిరస్థానం

శత జయంతి ఉత్సవాల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగు జాతి ఉన్నంతవరకు ఆంధ్రుల గుండెల్లో చిరస్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఘనత నటరత్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుకి దక్కుతుందని ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల గుంటి గంగక్షేత్రంలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటైన సభలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు మరిచిపోలేరని బడుగు బలహీనవర్గా లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి, వారిలో రాజకీయ చైతన్యాన్ని తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని ఆయన అన్నారు. రాముడుగా, కృష్ణుడుగా, దుర్యోధనుడిగా ఏ పాత్ర వేసిన దానికి సరిపోయేటట్లు నటించి అందరి మన్ననలు పొందారని ఆయన అన్నారు. రాజకీయాల్లో కూడా తనదంటూ ముద్ర వేసుకుని అనేకమంది నాయకులకు రాజకీయ భిక్ష పెట్టారని ఆయన తెలిపారు. నేడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందుతుందని ఆయన అన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి ప్రజా ప్రజల పక్షాన నిలిచిందని ఆయన అన్నారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. నేటి వైసిపి ప్రభుత్వంలో రైతాంగం సంక్షోభంలో ఉందని, మహిళలపై తీవ్ర దాడులు జరుగుతున్నాయని, ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, కరెంటు చార్జీలు పెంచుతున్నప్పటికీ కరెంటు కోతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని, వీటిని గాలికి వదిలేసి ప్రభుత్వ నాయకులు, మంత్రులు ఏకరితిగా మాట్లాడుతూ, తిట్ల దండకం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. మీలాగా మేము కూడా మాట్లాడడం మొదలుపెడితే మీ ఇంట్లో ఆడవాళ్లు మిమ్మల్ని తంతారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని సాధించడం ఖాయమని, ప్రజల బాధలు తీర్చడానికి తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఆయన ప్రజలకు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు విజయకుమార్, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, మాజీ అధ్యక్షులు శాగం కొండారెడ్డి, ఎస్కే పెద్ద కాలేశావలి(బడే) పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదివారం ప్రారంభించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం 2 కోట్లతో నిర్మించిన 33/12 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వటం ద్వారా 1250 వ్యవసాయ కనెక్షన్‌లకు దీనివల్ల ఉపయోగం కలుగుతుందన్నారు. 3 ఫీడర్‌ల ద్వారాలో వోల్టేజ్ సమస్య లేకుండా సరఫరా చేయవచ్చన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ ఇస్తామంటే అప్పట్లో టీడీపీ హేళన చేసిందన్నారు. ఉచితంగా విద్యుత్ ఇచ్చి చూపించిన వ్యక్తి వైఎస్ఆర్ కాగా దానిని కొనసాగిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సీఎం జగనన్న నాయకత్వంలో ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి గా వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్ రంగానికి ఈ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. 9 ఏళ్ల క్రితం మంజూరై నిలిచిపోయిన ఈ సబ్ స్టేషన్ కోర్టు కేసు, ఇతర జిల్లాకు తరలిపోయినా తిరిగి సాధించుకొని ప్రారంభించుకోవటం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

నాగేళ్ల ముడుపులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని నాగేళ్లముడుపు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రజలు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి ముందుగా దుశాలువలతో పూల మాలలువేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి గ్రామంలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకువివరిస్తూ, సమస్యలను తెలుసుకున్నారు. అవసరత సమస్యలను వెంటనే పరిష్కార దిశగా సచివాల సిబ్బందితో సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పాంప్లెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డిలు, మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ తిరుమల సుబ్బమ్మ, ఎంపీటీసీ వైస్ ఎంపీపీ కందుల సుజాత, కలువబాలగురవారెడ్డి, జేసియస్ కన్వీనర్ రామంజనేయ రెడ్డి మరియు మండలంలోని రాగసముద్రము సర్పంచ్ రమణారెడ్డి, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం, మీర్జపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి రమేష్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ ఎక్కంటి శ్రావణి మండల పార్టీ నాయకులు దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సూరెడ్డి సుబ్బారెడ్డి మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ వరకుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయం నందు ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథ పాలకురాలు వి.విజయ కుమారి చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కథలు చెప్పడం, కథలు చెప్పించడం, వస్తువుల తయారు చేయడం, పాటలు, డాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వేసవిజ్ఞాన శిబిరానికి పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, 30 మంది పిల్లలు పాల్గొన్నారు.

గుంటి గంగలో భక్తుల కోలాహలం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగ క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఆలయ పూజారిణి పి విజయలక్ష్మి గుంటి గంగ మూలవిరాట్టును పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, బంగారు, వెండి ఆభరణాలతో అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో గుంటి గంగక్షేత్రంలో కొలహల వాతావరణం నెలకొంది. 670 దర్శనం టికెట్లు, 6 వాహన పూజలు జరిగాయని, అమ్మవారికి భక్తులు 12 చీరలు ,10718 రూపాయల విరాళాలు అందించారని, ఆదివారం ఒక్క రోజు 17,234 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు తెలిపారు. దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్ రెడ్డి, జేఏ నాగేశ్వరరావు, దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, సభ్యులు దేవాలయంలో ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు.

నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 22న సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి తెలిపారు.

లారీ బోల్తా - ఆరుగురికి గాయాలు

విశాలాంధ్ర-మద్దిపూడి : తాగిన మత్తులో మినీ లారీ నడపడంతో ఆరుగురికి తీవ్ర గాయాలైనాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని జువ్విగుంటలో ఒక వివాహ కార్యక్రమానికి పాటకచే రీ నిర్వహించేందుకు, నరసరావుపేటకు చెందిన ఆర్కెస్ట్రా బృందం సభ్యులు శనివారం రాత్రి మినీ లారీలో బయలుదేరారు. మినీ లారీ మండలంలోని కూచిపూడి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా గేదెలు అడ్డు రావడంతో మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ లారీని అదుపు చేయలేకపోవడంతో నడిరోడ్డులో లారీ బోల్తా కొట్టింది. ఆరుగురికి గాయాలైనాయి. విషయం తెలియగానే ఎస్సై పి అంకమ్మరావు హుటా హుటిన సంఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను, 108 వాహనాల్లో పొదిలి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులకు తీవ్ర గాయా లయ్యాయని, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయని అన్నారు. ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈదుల వివాహానికి ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఈదుల వెంకట నారాయణరెడ్డి, జయలక్ష్మి దంపతుల కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు హాజరై నూతన వధూవరులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి,అవంతిలను ఆశీర్వదించారు. ఆయన వెంట మండలంలోని తిమ్మాపురం ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, వైసీపీ నాయకులు రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, అర్ధవీడు గ్రామానికి చెందిన చందా రంగసుబ్బయ్య ఆధ్వర్యంలో బీసి సామాజిక వర్గానికి చెందిన 20 రజక కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ముత్తుముల పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన చందా రంగయ్య, రెడ్డిచర్ల సుబ్బయ్య, చిన్నన్న, రెడ్డిచర్ల శేషులు, చందా లక్ష్మయ్య, దేవరాజుగట్టు శ్రీను, ఏడుకొండలు, పెండ్యాల పెద్ద పుల్లయ్య, చిన్న పుల్లయ్య, కొమ్మరగాళ్ళ రంగయ్య, ఆవులమంద మోహన్, కోడిచర్ల సుబ్బయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పూసలపాడు కేషాలు, ఆరవీటి రంగయ్య, దేవరాజుగట్టు రమణ,చందా రంగారావు, దిబ్బగండ్ల బూషయ్య,మండల టీడీపీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి రంగారెడ్డి,లాకా రమణ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సి.వి.ఎస్ కళ్యాణ మండపంలో యనుముల విజయరంగం, జ్యోతి దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో ఆదివారం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులు కీర్తిక, శశాంక్‌లను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియచేశారు. అనంతరం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో జరిగిన చోడా వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రక్తదాతలు ప్రాణదాతలు

విశాలాంధ్ర-మద్దిపూడి : రక్త దానం అనేది ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తూ రక్తదానం అనేది అన్ని దానాల కన్న గొప్పదని నేటి యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ట్రినిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురజాల యోబు మండల వైయస్సార్సీపి అధ్యక్షులు, బి.రమణారెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌బస్సుల ఫిట్‌నెస్‌లో నిబంధనలకు తిలోదకాలు

ప్రచారానికే పరిమితం జీఓ నెం. 35

విశాలాంధ్ర-రేపల్లె : విద్యాసంస్థలు బస్సుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు పాటించటంలేదు. రవాణాశాఖ రూపొందించిన జి.ఓ.నెం: 35లోని అంశాలను విద్యాసంస్థలు బస్సుల నిర్వహణలో పాటించకపోయిన రవాణాశాఖ అధికారులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి యేడు మే 15వ తేదితో విద్యాసంస్థల బస్సులకు మోటారు వాహన తనిఖీ అధికారులు ఇచ్చిన ఫిట్‌సెన్ సర్టిఫికెట్లు కాలం ముగుస్తుంది. తిరిగి విద్యాసంవత్సరం ప్రారంభనికి ముందుగానే ప్రతి విద్యాసంస్థ జూన్ 12వ తేదీలోపు తమ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకో వాల్సి ఉంటుంది. ఫిట్‌నెస్ పొందేందుకు అధికారులకు పలు ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం 1989, రూల్ 185లో క్లాజ్ (ఎఫ్) విద్యాసంస్థల బస్సులకై 2011లో సవరించిన క్లాజ్(జి) ప్రకారం సదరు పాఠశాల, కళాశాల పేరు, టెలిఫోన్ నెంబర్‌తో సహ పూర్తి చిరునామా బస్సు ఎడమవైపు, ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా వ్రాయాలి. డ్రైవర్‌గా నియమించే వ్యక్తి వయస్సు 60 సంవత్సరాలకు మించి ఉండరాదు. డ్రైవర్‌కు షుగర్, రక్తపోటు, కంటిచూపు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను ప్రతి మూడు నెలలకొకసారి యాజామాన్యాలు చేయించి రికార్డులను భద్రపరచాల్సి ఉండగా ఈ నిబంధనను ఎవ్వరూ పాటించటంలేదు. కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న డ్రైవర్‌లను ఎంపిక చేసి వారి లైసెన్స్‌లను సంబంధిత ఆర్.టి.ఏ ఆఫీసులో రుజువు చేసుకోవాలి. డ్రైవర్ పూర్తి వివరాలను పేరెంట్స్ కమిటీకి తెలియజేయాలి. వాహన కండీషన్‌ను తెలుసుకునేందుకు ప్రతి నెల ప్రిన్సిపాల్, పేరెంట్స్ కమిటి కలిసి వాహనాన్ని పరీక్షించాలి, ఇందుకోసం ప్రత్యేకంగా రిజిష్టరును పెట్టి అందులో నమోదుచేయాలి. ప్రతి వాహనంలో అత్యవసర ద్వారం, ఫస్టుఎయిడ్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలి. బస్సులో కంప్లయింట్ బుక్‌ను అందుబాటులో ఉంచాలి. విద్యార్థుల సురక్ష నిమిత్తం యాజామాన్యాలు తమ పాఠశాల, కళాశాలలోనే బస్సులను నిలుపుకుని అక్కడే నుండే విద్యార్థులను ఎక్కించటం, దించటం చేయాలి. బస్సులో డ్రైవర్‌తో పాటు ఒక అటెండర్ యూనిఫాం ధరించి ఉండాలి. బస్సు వెళ్ళు రూట్ మ్యాప్‌తో పాటు, బస్సులోని విద్యా ర్థులు ఎక్కటం, దిగటం డ్రైవర్‌కు కనబడేలా బస్సులో పెద్ద మిర్రర్‌ను అమర్చాలి. ప్రతి విద్యాసంస్థ బస్సు డ్రైవర్‌కు సంవత్సరానికి ఒకసారి ఏప్రియల్, మే నెలలలో జెటిసి, డిటిసి, ఆర్‌టిఓ ద్వారా నిర్వహించబడే ఒక్కరోజు రిఫ్రెషర్స్ ట్రైనింగ్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలి. పరిమిత సీటింగ్ కెపాసిటీ కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తీసుకువెళ్లకూడదు. యాజామాన్యం మరియు పేరెంట్స్ కమిటి సమన్వయంతో బస్సు బయలు దేరు స్థలం నుండి గమ్యస్థానం చేరువరకు ప్రతిరోజు వంతులవారీగా ఒక టీచర్ ఒక పేరెంట్ బస్సులో ప్రయాణించేలా చూడాలి.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక త్రిలోక పుణ్యక్షేత్రము లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరుగుతున్న కందగండ్ల వెంకట చెన్నయ్య, పద్మావతిల కుమారుని వివాహ వేడుకలకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు వెంకట నవీన్, రమ్యలను ఆశీర్వదించారు. కార్య క్రమంలో ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-అద్దంకి : సుదూర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం నియో జకవర్గ కేంద్రమైన అద్దంకి విచ్చేసే ప్రజల,వాహన చోద`కుల దాహార్తిని తీర్చేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం, ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల శ్రీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సాధు వెంకటేష్, జనసైనికులు సాంబశివ రావు,చిరంజీవి,అనిల్, చందు,అరుణ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గరటయ్యను కలసిన కౌన్సిలర్

విశాలాంధ్ర-అద్దంకి: మున్సి పాలిటి 19వ వార్డు కౌన్సి లర్, కాపు నాయకుడు, వైస్ చైర్మన్-2 పదవిని ఆశిస్తున్న యేజెండ్ల నాగరాజు అద్దంకి మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు బాచిన చెంచు గరటయ్యను కలిశారు. వార్డులో వీరరాఘవస్వామి మాన్యంలో ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే విద్యుత్ సౌక ర్యం కల్పించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ పేదల సంక్షేమం కోసం నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజల్ని చైతన్య పరచి వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని గరటయ్య కౌన్సిలర్ నాగరాజుకు సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థు లలో బాషా నైపుణ్యం, వివేచన శక్తి పెరగాలంటే పుస్తకాలు బాగా చద వాలని, చదివిన దానిని ఇతరులకు అర్థవంతంగా చెప్పాలని వీఓఆర్డి మురళి బాపూజీ అన్నారు. ఆది వారం చీరాల శాఖ గ్రంథాల యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. గ్రంథపాలకురాలు ధనమ్మ అధ్యక్షతన బాలబాలికలచే పుస్తకాలు చదివించి, వారిచే కథలు చెప్పించారు. తదనంతరం టీచర్ సాయి కుమార్‌తో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ చెప్పించారు. గత వారంలో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు ఈఓఆర్డిమురళి బాపూజీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు సర్వీసెట్టి సుబ్బరామయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేంజర్ల రాజేష్‌కు దళిత నేతల సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజా గాయకుడు, వక్త, రచయిత, సమత సైనిక్ దళ్ దక్షిణ భారత దేశ ఉపాధ్యక్షులు రెంజర్ల రాజేష్ మాలమహానాడు బాపట్ల కమిటీ ఆహ్వానం మేరకు బాపట్ల పట్టణ అంబెడ్కర్ భవన్ లో సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు దళిత సంఘాల నాయకులు రెంజర్ల రాజేష్ దృశాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో ఇడు పులపాడు ఆసరా వృద్ధాశ్రమంలోని స్త్రీలకు నాగబైరు వంశీకృష్ణ, గాయత్రీ దంప తుల మొదటి వివాహ వార్షికోత్సవ0 సందర్భంగా చీరలు,పండ్లు,స్వీట్లు అందజేశారు. అందరికీ డాక్టర్ ఎస్. వ రత్నాకర్ రావు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశ్రయం పొందుతున్న వారందరూ నియమనిష్టలతో మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఆశ్రమ నిర్వాహకులు రోటరీ క్లబ్ వారికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శివ రత్నాకర్ రావు , కార్యదర్శి పంబిసదానంద రెడ్డి ,కోడూరు సుబ్రహ్మణ్య చారి , పాబోలు వెంకన్న ,పోలిశెట్టి చంద్రం ,భవనం శ్రీనివాస్ రెడ్డి నిర్వాహకులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పర్చూరు : శంకర కంటి ఆసుపత్రి పెద కాకాని గుంటూరు వారి సహ కారంతో చిన్మయా మిషన్ జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 360 మందికి కంటి శు క్లముల పరీక్షలు నిర్వహించగా 262 మంది శస్త్ర చికిత్సకు ఎన్నిక అయ్యారు. వీరు అందరికి శంకర కంటి ఆసుపత్రి లో ఉచితంగా ప్రయాణం , భోజన వసతులతో శుక్లముల శస్త్ర చికిత్స నిర్వహిస్తామని నిర్వాహకులు పాబోలు ఉదయ భాస్కర్ చెప్పారు . వారి తల్లి తండ్రులు పాబోలు రాధా కృష్ణ మూర్తి ఇందిరాదేవి గార్ల జ్ఞాపకార్థం ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఉదయ భాస్కర్ తెలియ చేసారు. ఈ శిబిరంలో డాక్టర్ షాయిజా, డాక్టర్ మెహబూబ్, పి ఆర్ ఓ నాగబాబు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. శిబిరంలో కాసా అజయబాబు , కొసనా వెంకటేశ్వర్లు, కటారి సత్యం , తాటి లింగేశ్వరరావు, గుండిమెడ ఆంజనేయ రావు, కొత్తూరి వెంకటేశ్వరరావు , సుబ్బారావు ,దుర్గ ప్రసాద్, రావి నాగయ్య, అమర్ బాబు, శంకర్ , రోటరీ సభ్యులు సేవలు అందించారు.

రేంజర్ల రాజేష్‌ను కలిసిన తిరువీధుల

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజా గాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలను తన పాటలతో చైతన్యపరిచి అంబేద్కర్ రాజ్యాంగం ఫలాలను అనుభవించుటకు నిరంతరం తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలలో తిరుగుతూ చైతన్య పరుస్తున్న రెంజర్ల రాజేష్‌ని ప్రముఖ న్యాయవాది తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆదివారం కలిశారు. బాపట్లలో ప్రజా కార్యక్రమానికి వచ్చిన రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దృశాలువా, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, బడుగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : శనివారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములతో వర్షం కురిసింది. దీంతో బాపట్ల మండలం మురు కుండపాడు గ్రామానికి చెందిన రవీంద్రకు చెందిన వరికుప్ప దగ్ధమైంది. ఆరుగాలం కష్టించి పండించిన పంట దగ్ధమవటంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీ రవుతున్నారు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.